"నెరజాణ"నే మాసపత్రికను చదువుచున్నాడు. ఇంతలో క్రిందిభాగము కొకబిక్షకురాలు వచ్చింది. ఆమెవయస్సు సుమారు 30 సంవత్సరాలుకాని చాలపండ్లు ముదుసలివలె ఉంది. నడచుటకైన ఓపిక లేదు పాపము నోట మాట్లాడుటకైన శక్తి లేదు. "అమ్మా! రెండుమూడు దినములనుండి తిండిలేదు ఒకకాని ధర్మముచేయుమ్మా! నీకుపుణ్యముంటాద"ని దీనముగా ఆ అరుగుమీదున్న ఒక బాలికను అడిగింది బిక్షకురాలు. ఆదీనాలాపం విన్నాడు కృష్ణారావు. చరచర క్రిందకు వచ్చి తనదగ్గరవున్న ఒకరూపాయి ఆబిక్షకురాలిచేతిలో వేయుచుండగా రెండు పుట్టుమచ్చలామెచేతి మణికట్టుమీద కనబడినవి. వెంటనే అతడు కళ్లనుండి అశ్రుధారలు కారాయి. ఇంతలో భార్యయగు మోహినీ వచ్చి 'నాధా! ఎందుకు విచారిస్తా" రంది. ఈబిక్షకురాలేనే చిన్నతనాన వరించిన లలిత" న్నాడు కృష్ణారావు. ఈమాట వినగానే బిక్షకురాలు కెవ్వుమని క్రిందబడి మూర్ఛపోయింది. తక్షణం తాను ఆబిక్షకురాలను లోపలకు తీసుకొనిపోయి స్నానంచేయించి శుభ్రవస్త్రాలు ధరింపచేసి, భోజనంతరం హాలులోకి పిలిచాడు కృష్ణారావు. మిగులలజ్జతో వచ్చి నిలబడింది లలిత "లలితా! మన ప్రేమనే లతను మధ్యకు త్రెంపిన మీజనకుడే ధనము కొరకాశించి నీయావ్వనం పాడుచేశాడు. నీస్థితికి మిగులజాలిపడుచున్నాను. కాని ఇది నీతప్పు కాదు. ఇదంతయు నీజనకునిదే. ఇప్పుడు నీకు ఆపరమేశ్వర పాదారవింద సేవయే పరమావధి" అన్నాడు కృష్ణారావు.

మీరికముందు తెలుగుబాలికలను సరియైనదారిలోకీసెదరని నమ్ముచున్నాను. చదువుకున్న వారెన్నటికి వాడిపోరు. ఏదోవిధంగా ధనకీర్తులార్జింపగలరు. ఇకనాకు సెలవ్.

(స్వకల్పితం)

## తప్పా? ఒప్పా?

జనస్వామి కోదండరామశాస్త్రి, బి. ఏ.

ఈనా దుఃఖమయజీవితము విని నాతోగూడ మీరూవిచారిస్తారు. మీతో చెప్పుకుంటే కొంత బాధ తగ్గుతుందిగదా అని నెరజాణ పత్రిక కార్యాలయానికి పంపుతున్నాను.

మాస్వగ్రామం తెనాలిదగ్గర వొకపల్లెటూరు. నేను బ్రాహ్మణుల పిల్లను. సనాతన ధర్మప్రకారము నాకు తొమ్మిదవయేట నామేనత్త కుమారునికిచ్చి వివాహం జేసారు. అతడు గుంటూరులో బి. ఏ. చదువుతూ వుండేవాడు. వివాహమైన కొన్నిదినములకే శ్రావణమాసమొచ్చినది. ఆదినమున్న మామామగారు శ్రావణపట్టి తెచ్చెదరనియు, తలంటి పోసెదననియూ, పాఠశాలకు వెళ్లవద్దనియు, చెప్పింది మాతల్లి. నేనారోజున అభ్యంగస్నానము జేసి నాకున్న సొమ్ములన్నియు పెట్టుకుని, సిల్కుపరికిన్ని కట్టుకుని, చెంకీకుట్టబడిన జాకెటుతొడుక్కొని వీధివాకిలియందు నుంచున్నా. ఒకవ్యక్తి సైకిలుమీదఎక్కి త్రొక్కుచు మాయింటిముందు హఠాత్తుగాదిగి తన కోటుజే

బులో చేయిపెట్టి వెతుకుచు, రామారావుగారు వున్నారా అని ప్రశ్నించెను. గదిలోయున్న మాతండ్రి యీమాటవిని బయటకువచ్చి ఆవ్యక్తి చేతియందలి నోటుకవరు అందుకుని దానిని చింపిజూచి "నాముద్దులపట్టీ" అని ఆకవరు అవతల పారవేసి బిగ్గరగా ఏడ్వసాగెను. అంతట లోపల వంటజేయుచున్న నాతల్లివచ్చి ఏమిటదియని యడుగగా బిగ్గరగా ఏడ్చుచూ పార్వతీశం చనిపోయినాడట అని పలికెను.

నాతల్లిగూడా క్రిందపడి మాఅమ్మా నీకీకర్మం పట్టిందా నేనీసంబంధం యివ్వవద్దంటే మేనరికం అని యిచ్చారో అని ఏడ్వసాగెను. వారిద్దరు ఎందులకు ఏడ్చుచుండిరో కారణము తెలియకనే నేనుగూడా ఏడ్వసాగితిని. ఆదినముమొదలు మాయూరియందలి అమ్మలక్కలందరు "అమ్మా నీకెప్పటికి రోజులెలతయ్యి? నాతల్లీ! మీనాయనమ్మపేరు పెడితే ఆవిడల్లే ఐదోతనం చేస్తావనుకున్నాం" అని పరామర్శ చేసేవాళ్లు. ఆదినము మొదలు నాతల్లిదండ్రులు నాల్గుసంవత్సరములు వాయిట్లోకి పోనివ్వలా. వారిద్దరు యింట్లోలేకుండాజూచి నాపూర్వపు స్నేహితురాండ్రదగ్గర కెళ్లేదాన్ని. వెంటనే మాతల్లి వారింటికివచ్చి వీపుమీద రెండుదెబ్బలుకొట్టి, తక్కువనోములు నోచి, ఎక్కువఫలములురావలెనంటే వస్తాయా? అని జుట్టుపట్టుకుని ఇంట్లోకి లాక్కొచ్చేది. కొన్నాళ్లకు పెద్దమనిషి అయినాను. నాకో చింపిరిచాప, ఒకపాతచెంబు యిచ్చారు. నాకీ చర్యలకేమీ అర్థంకాలా. నాకు పదునా రేండ్లు దాపురించినవి. నవ యవ్వనోత్సాహం పొంగి పొరలుతున్నది.

నా కెప్పుడు దంపతులు మాట్లాడుతుండగా వినాలుండేది. నేను ఎప్పుడయినా వీధి ద్వారం దగ్గర నుంచుంటే ప్రతివాడు కనుసైగల జేసేవాడే? నేను అసహ్యించుకుని యింట్లోకి వెళ్లేదాన్ని. ఊళ్లో అమ్మలక్కలంతా "అదేమిటమ్మా అట్లా వెంట్రుకలింకా తీయించుకోపోవటం. మీతాత, ముత్తాత, వేదం చదివారు. వంశంమంచిది. మొండిపట్టుపట్టపోకు. రామా, కృష్ణా అనుకుంటే పరమార్థం వస్తుంది. అప్రతిష్ట పడిపోతావు. జాగ్రత్త" అని నాముందర అనేవాళ్లు. నేనుమెదలకుండా వూరుకునేదాన్ని. నన్నుజూచి జాలినొంది నాఅక్కయగు సుందరి అప్పుడప్పుడు కొంతడబ్బు పంపేది. నీవు రాజమహేంద్రవరము తప్పకరావలెననియు, అక్కడ వివాహము చేసుకొనవచ్చుననియు, అని మాబావ జాబులు వ్రాసేవాడు. పండుగరోజుల్లో నాతల్లి దుఃఖపడేది. ఎప్పుడయిననూ నాపూర్వపు స్నేహితురాండ్రను జూచినపుడు తలగొట్టిన పన్నగమువలె నా హృదయం నిలువునా నీరైపోయేది. సువాసన వేయు పూవులను జూచినపుడు వర్షకాల పద్మములవలె నానేత్రములునిండా నీరునిండేది. ఏదయినా పుస్తకముమీద నాభర్త నామముజూడగానే నాగుండె పగిలిపోయినట్లయ్యేది. మాతల్లి నేనిదివరకు చదువు నవలలు అన్నియు చింపివేసి భాగవతము, భారతము, రామాయణము, బుక్కులు నాముందర పడవేసింది. నాతండ్రి నన్నుజూచినపుడల్లా 'నాకుమాటదక్కే యోగంలేదు' అని అనుకునేవాడు నావివాహంలో పెట్టినసొమ్ములు నాతండ్రి అమ్మి పైకము వాడుకున్నాడు. నాభర్త లక్షాధికారైననూ నేను భిక్షాధికారయినాను. నాకు రాత్రిపూట నిద్రపట్టేది కాదు. ఆలోచనలల్లో మునిగి తేలేదాన్ని. నా కష్టము చెప్పుకొనుటకు ఎవరు లేరుగదా అని విచారించేదాన్ని. కొంతసేపు నానాథుణ్ణి తల

చుకుంటేదాన్ని. కొంతసేపు "సుమటన్ వ్రాసిన వ్రాలుతప్పను నూరేండ్లు చింతించినన్" అను పద్యము చదివేదాన్ని. ఇంతలో తెల్లవారేది. తెల్లవారుఝామున నాలుగుగంటలకే ఏమే ముద్దముండా? నిద్రలేవలేదా? పనిచేయకపోతే అన్న మెవరు పెడతారనుకున్నావు అని మాతల్లి కలహకంఠిలాగా ఏడుపూళ్లకు వినిపించేగొంతుతో అరచేది. నాకు కడుపులో మంటముండేది. ఎపుడన్నా బయటికివెలితే "బంగారంవంటిపిల్లపాడై పోయింది అమ్మా? ఇదిచచ్చి, వాడుబ్రతికితే బాగుండేది" అని అనేవాళ్లు. భర్త చనిపోయినాడని నేను గూడా చావవలెనా? ఎందువలన? నాభర్తయున్నపుడు మాతల్లిదండ్రులు నన్ను గౌరవంగా జూచేవాళ్లు. నాభర్త చనిపోయినతర్వాత దాసీదానికంటె హీనంగా జూచేవారు. ఎందువలన? కడుపున బుట్టిన బిడ్డను గౌరవంగాజూచుటకు అ



ల్లునిక్షేమమేల? కొన్నిదినములు గడచినతర్వాత శిరఃముండనం చేయవలెనని రామేశ్వరము నన్ను బ్రయాణముచేసినారు. యీవార్త విన్ననాటిరాత్రి పదుకొండుగంటలకు పేష్ కప్పుపెట్టి డొక్కలో పొడుచుకొనుపోవుచుండగా నాతండ్రిలేచినాడు. నేను రామేశ్వరము రానని నాతల్లితో ఘట్టిగా చెప్పితిని. అట్లురానియెడల తనయింటినుంచి తక్షణం వెళ్లమనిరి. నానగలసొమ్ము నాకిచ్చినయెడల వెళ్లెదను అనిజవాబు చెప్పితిని. నగలసొమ్ముత్రే లేదు గిగలసొమ్ము లేదుపో అని వారుకసిరిరి. రోజుకు రెండు పర్యాయములు కడుపు నిండవలెను గదా అని దానికొప్పించి రామేశ్వరము వెళ్లి శిరఃముండనము చేయించుకుని వచ్చితిని. నాముఖముందున్న కళఅంతయు పోయింది. నన్ను వంటింట్లో ప్రవేశపరచి తమరు భార్యాభర్తలు సరసాలాడుకునేవాళ్లు. నేను జేసిన వంటకు వంకలుబెట్టి మా

తండ్రి నన్ను తిట్టిపోసేవాడు. ఏంచేస్తాను నా ఖర్మం—

నేను యువకులను జూచినప్పుడల్లా నాహృదయమందలి రక్తము పొంగి వేడితరంగములుగా రక్తనాళములలోకి ప్రవహించేది. నాదేహము జ్వరమువచ్చినట్లయ్యేది ప్రపంచాన్ని మరచేదాన్ని, నే నేమాదిరిగాయున్నానో నాకే జ్ఞాపకం యుండేది కాదు. తెగబడేదాన్ని. మరల ప్రపంచం ఏమనకుంటుదో అని భయం............

నాజీవిత చరిత్రఅంతయు మీకుదెలియపర్చాను. ఇట్లు తెలియపర్చటం తప్పంటారా? ఒప్పంటారా?

---

# నా హోలిడే లైఫ్.

మ॥ వెం॥ సుబ్రహ్మణ్యం.

అవి వేసవికాలపు శెలవుదినములు. కాలక్షేపానికి జేరుకున్నాం కాకినాడబస్తీ నేనూ మా మేష్టారబ్బాయి రంగయ్యాయున్నూ. చుట్టుపట్ల హోటలేదని వాకబుచేస్తే అంకమ్మ హోటలని తెలియ వచ్చింది. వెళ్లేం ముక్కుకు సూటిగా. హై రోడ్డున మేడయింటి అరుగుమీద పచారు చేస్తోంది ఒకాఆవిడ. పౌడరుఫేసు, హైరోడ్డు కాప్రిపు లా మెరుస్తున్న పాపిడి, పాపిటికి సాయం తోకజడ, తళుకుమనే చంపసరాలు, చమ్కీలాంటి లోలకులు, ఆచెమటచే తడిసిన మెడక్రింది భాగం పూర్తిగా కనబరుస్తూ భుజాల పైకంటా యున్న గ్లాస్కోరవికె, చీరె. నడచినప్పుడల్లా పది విరుపులు, ఆపద్దెనిమ్మిదేళ్లలోపు పైలావచ్చేసు పడుచుతనం, ఆజారిపోకుండా యున్న పైటకొంగు అస్తమానం సర్దుకుని కులకడం, ఆచెమట పోసిన కొద్దీఅద్దకం అద్దినట్టు అవయవాలు కనిపించడం, ఆసంసారో సానో తెలియని వైఖరి, ఆలాంటప్పుడు హైరోడ్డుమీద జనం అంతాతిరిగి తిరిగి చూశారంటే ఆవిడకేసి, చూడరా మేమిటిమరి?

రంగయ్య:—యిదేంటోయి! భోగం వాళ్లవీధికి

నేను:—ఆగు. తొందరా నువ్వూనూ. ఆఅరుగు మీద వ్యక్తిని.........

రంగయ్య:—పిచ్చి భోగంవాళ్లు! వాళ్లతోనా సంభాషణ చూసినవాళ్లు.

అంతలో యింటి పైభాగంగా కుడి వైపున ఓబోర్డు కనిపించింది వ్రేలాడుతూ "శ్రీమన్ వెంకటేశ్వర్ లాడ్జింగు, బోర్డింగు కాఫీ భోజన హోటల్సు లిమిటడ్, కాకినాడ" అని మావాడు చదివేశాడు.

రంగయ్య:—అంకమ్మ హోటలు కాదూ, మనం వెళ్లడం?

నేను:—ఊ. వుండు. అడిగిచూద్దాం యీవిణ్ణి,

అడ్డబుడ్డశాస్త్రులుగారి ఆరో పెళ్లిపెళ్లాం అంకమ్మ. అంతాపోగుచేసి అరవైతొమ్మిదేళ్లే శాస్త్రిగారి వయస్సు. శాస్త్రిది మొదటినుంచీ కాకినాడే. లేనిసంసారమైనా ముష్టోనష్టో యెత్తి పిల్లల్ని పెంచుకుందామనే భార్యామాటలుపెడచెవిని బెట్టి ఆరుపచ్చకాగితాల కాసపడి, కన్నకూతురు గొంతుక అడ్డంగా కోశేశాడు అంకమ్మతండ్రి. ఆరేళ్లఅంకమ్మనిఅరవై యేళ్లవానికి